ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
శనివారం 24-05-2025 పేజీలు : 8

**వరంగల్ :** గ్రామీణ ప్రాంతాల్లో వలసలను నివారించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పకడ్బందీగా నిర్వహించే దిశగా కేంద్రం మూడు సంవత్సరాలుగా చర్యలు చేపట్టింది. కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తూ, అందుకు సంబంధించిన లేబర్ బడ్జెట్ రూపొందించి పనులు అమలుచేస్తున్నా అనేక అక్రమాలు వెలుగుచూస్తున్న తీరును అరికట్టే దిశగా ఇప్పటికే 2022లో దేశమంతా ఒకే విధానం ఉండే విధంగా సాఫ్ట్‌వేర్‌ల రూపకల్పనకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించే టీటీఏ సాఫ్ట్‌వేర్‌ను తొలగించి నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్ సర్వర్‌ను అందుబాటులోకి తీసుకవచ్చింది. గతంలో ఉపాధి పనులు ఇష్టానుసారంగా జరిగిన క్రమంలో పాత విధానాలకు స్వస్తి పలికి, కొత్త విధానాలను అమల్లోకి తెస్తూ పూర్తిగా ఉపాధిహామీ పనులు కేంద్ర కనుసన్నల్లోనే కొనసాగే విధంగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా తాజాగా రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణ ఉండకుండా కేంద్ర ప్రభుత్వం అంతా తానై పథకం నడిపే విధంగా పనుల గుర్తింపునకు సంబంధించి యుక్తధార యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. యుక్తధార పోర్టల్ ద్వారా ఉపాధిహామీ పనులను చేపట్టనున్నారు.




# 'యుక్తధార' వచ్చేసింది..

- జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్‌లో 12 గ్రామాలు - యాప్‌లోనే పనుల గుర్తింపు - కేంద్ర కనుసన్నల్లో ఉపాధిహామీ - జూన్ 18 వరకు సిబ్బందికి శిక్షణ

## అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- రైతులు ఆందోళన చెందొద్దు.. ధైర్యంగా ఉండండి..
- మోరంచపల్లి, లక్ష్మారెడ్డిపల్లి, కర్కపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్..
- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సివిల్ సప్లై అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే..
- లారీల కొరత లేకుండా చూసి, ధాన్యాన్ని వెంటనే తరలించాలి..
- టార్పాలిన్లు అందించి ధాన్యం తడవకుండా చూడాలని సూచించిన ఎమ్మెల్యే..


5 లో..

భూపాలపల్లి టౌన్ ప్రజా జ్యోతి మే23:

భూపాలపల్లి నియోజకవర్గంలో అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవరూ ఆందోళన చెందొద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. ఈరోజు శుక్రవారం సాయంత్రం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి, కర్కపల్లి మరియు భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామంలో అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు.

## భూభారతి దరఖాస్తుల విచారణ ప్రక్రియను పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య


6 లో..

# సరస్వతీ పుష్కరాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, ప్రజాజ్యోతి:దక్షిణ భారతదేశ త్రివేణి సంగమంగా పేరొందిన కాళేశ్వరం సరస్వతి పుష్కరాల్లో నేడు ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కుటుంబ సమేతంగా పాల్గొని స్నానమాచరించారు.నదీ తీరాన దీపారాధన,ప్రత్యేక పూజలు నిర్వహించిన



అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించారు.దేవాలయ అధికారులు, అర్చకులు ఎమ్మెల్యే స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించారు.

## బిజెపి పార్టీ మండల కమిటీ ఏర్పాటు

**బయ్యారం-మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్**

బయ్యారం, మే 23. ప్రజా జ్యోతి:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వల్లభ వెంకటేశ్వర్లు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి యాప సీతయ్య, మండల ప్రభారి విమల్ జైన్



ఆదేశానుసారంగా బయ్యారం మండల బిజెపి పార్టీ మండల కమిటీని మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ కమిటీని శుక్రవారం ప్రకటించారు.మండల కేంద్రంలో మండల కమిటీని ఏర్పాటు చేసి నియామక ఉత్తర్వులను కమిటీ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు.పార్టీ మండల ఉపాధ్యక్షులుగా బానోతు రమేష్,పోలేబోయిన నరేష్,నద్దునూరి మంగమ్మ,జెర్రిపోతుల శ్రీనివాస్,పార్టీ ప్రధాన కార్యదర్శిగా తుమ్మల శ్రీనివాస్,ఉకే రామ్మూర్తి కార్యదర్శులుగా సువర్ణపాక విజయ, దేరంగుల రాంబాబు,ఆడెపు జై ప్రసాద్, బొల్లి రామ్మూర్తి, కోశాధికారిగా దాసరి క్రాంతి తో పాటు 34 మంది కార్యవర్గ సభ్యులతో మండల కమిటీని ఏర్పాటు చేసి వారికి నియామక ఉత్తర్వులను అందజేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నంబూరి రామకృష్ణ,మహబూబాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు,పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ మోకాళ్ళ విశ్వేశ్వరరావు,,ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్,ఉకే రామ్మూర్తి ఆడపు జయ దాసరి క్రాంతి కుమార్,కురియాల చంద్రయ్య,బత్తుల వీరస్వామి,ఆకుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నిండు నూరేళ్లు పిల్లాపాపలతో చల్లగా ఉండాలి

**మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి.**



రాయపర్తి ,మే 23, ప్రజా జ్యోతి:

పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని ,ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం వివాహ వేడుకలలో పాల్గొనినూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ టిపిసిసి సెక్రటరీ బిల్లా సుధీర్ రెడ్డి. హన్మకొండ పట్టణంలోని, రాయపర్తి మండలం తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న డిటి గంగిడి శ్రీనివాస్ రెడ్డి కుమార్తె వివాహ మహోత్సవ%శీ% హనుమకొండ పట్టణంలోని టి జి ఆర్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం ఘనంగా జరగగా,ఈ వేడుకలో హుస్నాబాద్ ఆర్ డి ఓ వాసం రామ్మూర్తి తో పాటు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపినమాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి.ఆకుల సురేందర్ రావు,ఎండి నయీమ్,రామారావు మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపాలన అధికారులు(జీపీవో) పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ బ్యూరో, మే 23 (ప్రజాజ్యోతి)::

గ్రామపాలన అధికారులు(జీపీవో) పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జీపీవో పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 25న ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు జరిగే పరీక్షకు 198 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. వరంగల్ లోని ఇస్లామియా జూనియర్ కళాశాలలో పరీక్ష జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్లపై హెచ్‌వోడీ అటెస్టు చేయించాలన్నారు. అలాగే ఐడీ ప్రూఫ్ తీసుకొని పరీక్షకు హాజరు కావాలని, పరీక్ష కేంద్రంలో పోలీసు బందోబస్తు ఉంటుందని తెలిపారు. డిఆర్ ఓ పరీక్షను పర్యవేక్షిస్తారన్నారు. పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. డీఎంహెచ్‌వో ఆరోగ్య శిబిరం, నిరంతరాయ విద్యుత్, మునిసిపల్ శాఖలకు పారిశుద్ధ్యం పనుల



కేటాయింపులు చేశారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, డిఎం హెచ్ ఓ , సాంబశివరావు, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ, బల్దియా హెల్త్ ఆఫీసర్ రాజేష్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ అర్షియా తబస్సుమ్, ఏవో విశ్వ ప్రసాద్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దాలి

**-ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచుకోవాలి**

**-విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి**

**-ఉపాధ్యాయ శిక్షణ జిల్లా అధికారి సుజన్ తేజ**

సంగెం,మే23(ప్రజాజ్యోతి):

విద్యార్థులను ఉన్నత%శీ%గా తీర్చిదిద్ది నవ సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు మార్గ నిర్దేశకులు కావాలని మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమ జిల్లా అధికారి ఏఎంఓ సుజన్ తేజ అన్నారు.శుక్రవారం రోజున మండల కేంద్రంలోని పాఠశాలలో మంగళవారం నుండి జరుగుతున్న ఐదు రోజుల మండల స్థాయి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా అధికారి ఏఎంఓ సుజన్ తేజ సందర్శించారు.ఈ శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి సుజన్ తేజ మాట్లాడుతూ..ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని,రాబోయే విద్యా సంవత్సరానికి ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచుకోవాలని సూచించారు.అలాగే ఉపాధ్యాయులు వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించుకొని,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తగు శిక్షణలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ



కోర్సుడైరెక్టర్‌గుగులోత్‌రాము,ఎమ్మార్పీలురాయపురెడ్డి,ఏకాంబరం ,రాములు,భావన,సాంబమూర్తి,శివప్రసాద్,శ్రీనివాస్,శ్రీనివాస్,ఎ ంఆర్సి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ పై అవగాహన పెంచుకోవాలి

**- ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ డి.ఫణీంద్ర**



ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):

రిజిస్ట్రేషన్ కోసం వినియోగదారులు స్లాట్ బుకింగ్ పై అవగాహన పెంచుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ డి.ఫణీంద్ర సూచించారు. ములుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని శుక్రవారం డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ డి.ఫణీంద్ర సందర్శించి స్లాట్ బుకింగ్ విధానంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జూన్ 2 నుండి రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో స్లాట్ బుకింగ్ విధానం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అమలు కానుందని అన్నారు.ఈ నేపథ్యంలో స్లాట్ బుకింగ్ నేటి నుండే అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రతి రోజు 48 స్లాట్లకు అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రతి స్లాట్ ఆన్ లైన్ లో 10 నిమిషాలలో పూర్తి చేయబడుతుందని అన్నారు.స్లాట్ బుకింగ్ చేసుకున్న వినియోగ దారులు సకాలంలో వచ్చి తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు సబ్ రిజిస్ట్రార్ ఎం.దిలీప్ చంద్రగోపాల్,వినియోగ దారులు,దస్తావేజులేఖరులు సూర్యదేవర విశ్వనాథ్, సాదు రఘు,ప్రవీణ్,రామ కృష్ణ,బాస్కర్,హరినాథ్, రాజేష్,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ వ్యాఖ్యలు పిటిషన్ గా తీసుకొని సీబీఐ విచారణ చేపట్టాలి

## మంత్రి పొన్నం ప్రభాకర్

**భీమదేవరపల్లి మే 23 ప్రజాజ్యోతి....**
కేటీఆర్ వ్యాఖ్యలు పిటిషన్ గా తీసుకొని సీబీఐ విచారణ చేపట్టాల నీ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండలానికి విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బీజేపీ కి మీకు ఏం ఒప్పందం అని సొంత కూతురు కవితనే కేసీఆర్ ను అడుగుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో బాంబులు పెట్టారని కేటీఆర్ అంటున్నారు,కేటీఆర్ అడుగుతున్నట్టు కాళేశ్వరం లో బాంబులు పెట్టినట్టు అయితే కేటీఆర్ వ్యాఖ్యలు పిటిషన్ గా తీసుకొని ముఖ్యమంత్రి ని సీబీఐ తో విచారణ చేయించాలని కోరుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్.అధికారంలో ఉన్న వారు ప్రాజెక్ట్ లు నిర్మించడంలో విఫలం అయితే ఆ చెడ్డపేరు కాంగ్రెస్ పార్టీ మీద నెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టులు నిర్మిస్తుంది..ప్రాజెక్ట్ లు కూలగొట్టడు



ఇది కాంగ్రెస్ పార్టీ చరిత్ర అని కేటీఆర్ తెలుసుకోవాలని మంత్రి ఎద్దేవా చేశారు.కేటీఆర్ వ్యాఖ్యలను తీసుకొని విచారణకు ఆదేశాలని ముఖ్యమంత్రి ని కోరుతున్న అన్నారు. లేకపోతే కేటీఆర్ వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలనీ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య మోడల్ స్కూల్ లో ఇంటర్మీడియట్ ప్రవేశాల దరఖాస్తు గడువు ముగింపు

**కొత్తగూడ మే 23 ప్రజాజ్యోతిః**
కొత్తగూడ: మహబూబాబాద్ డివిజన్ లోని ( ఏకలవ్య గురుకుల మోడల్ రెసిడెన్సియల్ స్కూల్ )కొత్తగూడ నందు ఇంటర్మీడియట్ ప్రవేశాల దరఖాస్తు గడువు నేటితో ముగియనున్నదని కొత్తగూడ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ అజయ్ సింగ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఏకలవ్య మోడల్



రెసిడెన్షియల్ స్కూల్లో బైపీసీ ఎంపీసీ సీఈసీ ల ప్రవేశాల కొరకు అర్హత గల విద్యార్థులు మే 24 న నేటితో దరఖాస్తు ముగుస్తున్నందున విద్యార్థులు గమనించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

## - కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్ మరియు పోశాల పద్మ స్వామి

**వరంగల్ సిటీ, మే23(ప్రజాజ్యోతి):**
నగరంలోని శంభునిపేట జంక్షన్ లో రంగశాయిపేటకు చెందిన కేదాసి దివ్య ఏర్పాటుచేసిన స్మై ఫ్యాషన్స్ మెన్స్ జోన్ మరియు నవీన్ కిరాణం అండ్ జనరల్ స్టోర్స్ షాపులను శుక్రవారం స్థానిక కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్ మరియు పోషాల పద్మ స్వామి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ కేదాసి దివ్య తన స్వయంశక్తితో వ్యాపారాలను ప్రారంభించడం చాలా అభినందనీయమని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వారి వారి ఆశయాలకు అనుగుణంగా వ్యాపార రంగాలలో కూడా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా కేదాసి దివ్య ను అభినందిస్తూ గుండు చందన పూర్ణచందర్ ఆమెను శాలువాతో సత్కరించినారు. అనంతరం అతిథులందరినీ కూడా కేదాసి దివ్య శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందించినారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలలో మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, పద్మశాలి సంఘం



ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వద్నాల నరేందర్, పోపా ప్రతినిధి రాజగోవిందు, ఊరుగొండ కళ్యాణి, కేదాశి కవిత శ్రీనివాస్, కేదాసి పావని కిరణ్, రిటైర్డ్ ఎస్సై రవీందర్, గుండు బాబురావు, వనం వేణు, గంల్రాతి కుమార్, మండల సురేష్, బత్తిని రవి, కేదాసి ప్రవీణ్, అనుమాండ్ల రమేష్, వనం శ్రీధర్, వనం సత్యం, సోమ లక్ష్మి, బజ్జూరి సురేఖ, షేర్ల అమరావతి, శంకేసి రాధిక, భవాని తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం సొసైటీలో జీలుగులు, జనములు విత్తనాలు రైతులకు పంపిణీ

## పంపిణీ చేసిన చేసిన ఇల్లందు శాసనసభ్యులు. కోరం కనకయ్య...

**బయ్యారం మే23 ప్రజా జ్యోతిః**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శుక్రవారం సంఘ అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య జనములు జీలుగుల విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిలుగులు, జనుములు ఎరువుల రూపంలో పంటలు అధిక దిగుబడి పెరుగుతుందని అన్నారు. ప్రజాపాలనలో రైతులకు 50% రాయితీతో విత్తనాలు అందించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే మండలంలో ప్రతి రైతు వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టి అధిక దిగుబడి వచ్చే విధంగా సంవత్సరానికి ఒకసారి పంటలు మారుస్తూ వేసుకోవాలని సూచన చేశారు. అనంతరం సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జీలుగులు జనములు రైతులకు



సరిపడ రావడం లేదని బయ్యారం మండలం వ్యవసాయపరంగా పెద్ద మండలం అవ్వని రైతులందరికీ పూర్తిస్థాయిలో విత్తనాలు అందించాలని ఎమ్మెల్యే సమక్షంలో జిల్లా అధికారులను కోరారు.అలాగేఇప్పటివరకు రుణమాఫీ వచ్చిన రైతులు సుమారు 4316 మంది రైతులని, బోనస్ 2205 మంది రైతులకు వచ్చిందని, అలాగే మండలంలో 37 కోట్ల రుణమాఫీ అయిందని తెలిపారు. అలాగే సబ్సిడీ విత్తనాలు రైతులందరూ వినియోగించుకోవాలని కోరారు.అనంతరం మండల కేంద్రంలో మద్దెల శోభన్ బాబు కుమారుడు మద్దెల శివ వివాహానికి కొత్తపేట గంధంపల్లిలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ యువనాయకులు బోడ సాయి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# రైతుల ముందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు



**భీమదేవరపల్లి మే 23 ప్రజా జ్యోతి....**
రైతుల ముందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు వచ్చి రైతులకు అవగాహన కల్పించారు. మండలం లోని కొత్తకొండ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవి విశ్వవిద్యాలయం కళాశాల వరంగల్, భీమదేవరపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి ఏ .పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తలు అంశంపై రైతుల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా. బి. రాజు ప్రొఫెసర్ భూసార పరీక్షలు ,యూరియాను తగ్గించి వాడటం ,నత్రజని ప్రత్యమ్యాలు ,జీవన ఎరువుల వాడకం, పచ్చి రొట్టెను ఉపయోగించాలనీ తెలిపారు. యల్. సుహాసిని, అసిస్టెంట్ ప్రొఫెసర్ వరంగల్ ఉద్యానవన శాఖ అధికారిని అంతర్గత వ్యవసాయ పంటలను కూడా రైతులు వేసుకోవాలని సూచించారు. మల్చింగ్, డ్రిప్పు , స్ప్రింక్లర్ , కూరగాయలకు పందిరి సాగు, పండ్ల తోటల పెంపకం , పామ్ ఆయిల్ , పండించే విధానాలను రైతులకు వివరించారు.భీమదేవరపల్లి వ్యవసాయ అధికారినీ పద్మ మాట్లాడుతూ రైతులకు సబ్సిడీ ద్వారా జీలుగా పంటను వేసుకుని నేలను రక్షించుకోవాలని ,పి ఎస్ బి జీవన ఎరువు వాడకం రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ సుమలత , అగ్రికల్చర్ అధికారి సంజీవరెడ్డి, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, గ్రామపంచాయతీ కార్యదర్శి వేణు రెడ్డి, కారోబార్ అనంతుల కృష్ణ,కొత్తకొండ గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి



**కొత్తగూడ మే 23 ప్రజాజ్యోతిః**
సైబర్ నేరాలపైపాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎస్ఐ సదానందం అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలోని కేజీబీవీ పోలారం పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యాక్రమంలో భాగంగా నాలుగవ రోజు ఏఎస్ఐ సదానందం పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా. సామాజిక మాధ్యమాలలో యువత ఎక్కువ సమయం గడుపుతున్న ఈ రోజుల్లో... సైబర్ నేరగాళ్ళు సోషల్ మీడియా వేదికగా.. సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపట్ల కనీస పరిజ్ఞానం ఉండాలన్నారు. మహిళల పట్ల జరుగుతున్న అగత్యాలను ఆధిగమించేందుకు 100 కు డయల్ చేయాలి సైబర్ నేరాలకు అత్యవసర సమయంలో 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గంగారం మండలాల ఎంఈఓ లు గుమ్మడి లక్ష్మి నారాయణ, రమాదేవి, కానిస్టేబుల్ శ్రీధర్, ఆర్పీలు శ్రీనివాస్, సంపత్ రావు, కృష్ణ, ఆదినారాయణ, అరుణ, లక్ష్మి, సౌజన్య, స్వర్ణలత, రాంచందర్, రాము, సంపత్, వేణు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- రైతులు ఆందోళన చెందొద్దు.. ధైర్యంగా ఉండండి..
- మోరంచపల్లి, లక్ష్మారెడ్డిపల్లి, కర్కపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జీఎస్సార్..
- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సివిల్ సప్లై అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే..
- లారీల కొరత లేకుండా చూసి, ధాన్యాన్ని వెంటనే తరలించాలి..
- టార్పాలిన్లు అందించి ధాన్యం తడవకుండా చూడాలని సూచించిన ఎమ్మెల్యే..

**భూపాలపల్లి టౌన్ ప్రజా జ్యోతి మే23:**
భూపాలపల్లి నియోజకవర్గంలో అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవరూ ఆందోళన చెందొద్దని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. ఈరోజు శుక్రవారం సాయంత్రం భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి, కర్కపల్లి మరియు భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామంలో అకాల వర్షాలతో తడిసిన వరి ధాన్యాన్ని స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. అక్కడ కొంతమంది రైతులు లారీలు సమయానికి రాక కల్లాలోనే వరి ధాన్యం ఉంటుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, సివిల్ సప్లై అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా సివిల్ సప్లై అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే.కల్లాల్లో తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అనంతరం భూపాలపల్లి



మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో జిల్లా సివిల్ సప్లై అధికారులైన డీఎస్వో శ్రీనాథ్, డీమ్ సివిల్ సప్లై రాములు, డీసీవో వాల్యానాయక్ లతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షాలతో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు ఏర్పాటు చేయాలన్నారు. మిల్లర్లు సన్న వడ్లను దింపుకునేలా చూడాలని కోరారు. అదేవిధంగా, లారీల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు.

# పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే 23:**
జిల్లా కేంద్రంలోని ఐ డి ఓ సి కార్యాలయంలోని, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో,జిల్లాలోని మైనారిటీ పాఠశాల మరియు కళాశాలలో అడ్మిషన్ల కొరకై దరఖాస్తులను ప్రారంభిస్తూ, పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పాఠశాలలో ఐదవ తరగతి కొరకు అడ్మిషన్లకు మరియు జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం కొరకు జరిగే అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్




ఏ. రవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 23, ప్రజా జ్యోతి:**
హనుమకొండ: ఈ నెల 25వ తేదీన జరగనున్న యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

**యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష:**యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష ఈనెల 25వ ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకు మొదటి సెషన్ పరీక్ష, మధ్యాహ్నం రెండున్నర నుండి 4:30 గంటల వరకు రెండో సెషన్ పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్ష నిర్వహణ కోసం 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్షను 4141 మంది అభ్యర్థులు రాయనున్నారని పేర్కొన్నారు.

**గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్:**గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ 2025 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష ఉంటుందన్నారు. 132 మంది అభ్యర్థులు ఈ పరీక్షను రాయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ నిర్వహణ కు హనుమకొండ లోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై వి గణేష్, యూపీఎస్సీ అధికారి కేశ్ రామ్ మీనా , ఏసిపి నరసింహారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీ శంకర్, పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్లాట్ బుకింగ్ పై అవగాహన కార్యక్రమం

**హాజరైన జిల్లా రిజిస్టర్ ఫణిందర్.**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, మే 23:**
శుక్రవారం రోజున జిల్లా కేంద్రంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో, దస్తావేజు లేఖర్లకు, రియల్ ఎస్టేట్ యజమానులకు నూతన స్లాట్ బుకింగ్ పై జిల్లా రిజిస్టర్ ఫణిందర్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇంచార్జి సబ్ రిజిస్టర్ రాజేష్, జూనియర్ అసిస్టెంట్ రేణుక,దస్తావేజులేఖరులు రాజేందర్ ప్రకాష్ రావు రియల్ ఎస్టేట్ యజమానులు అలగం సుధాకర్ , గ్యాదంగి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బాయ్స్ హాస్టల్ నిర్మాణానికి స్థల పరిశీలన



**బయ్యారం, , మే 23. ప్రజా జ్యోతి:**
ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య కృషితో బయ్యారం సింగల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి సహకారంతో రెండు కోట్ల నలభై రెండు లక్షలు నిధులతో గంధంపల్లి-కొత్తపేట గ్రామంలో బాయ్స్ హాస్టల్ మంజూరైనది ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ గారి ఆధ్వర్యంలో స్థానిక జెడ్ పి ఎస్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో నూతన హాస్టల్ నిర్మాణానికి స్థల పరిశీలన చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అతి త్వరలోనే ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తో శంకుస్థాపన చేపించి నిర్మాణ పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి, గ్రామ అధ్యక్షులు కారు బోతుల రామ్మూర్తి, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, ధనసరి వీరభద్రం, పుల్లూరి బాలరాజు, గట్టు శ్రీను, బుర్ర దుర్గారావు, కడియాల వెంకట రామయ్య, బొమ్మ కంటి రాంబాబు, అన్నపూర్ణ, దేశిని రాంబాబు, పసుపులేటి సతీష్,భూక్యా బాలకృష్ణ, ఉన్నం రామయ్య, దార రఘుపతి, భూక్యా సతీష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# గణపురం కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

**గణపురం ప్రజాజ్యోతి మే 23:**



గణపురం గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా ఓరుగంటి కృష్ణఉపాధ్యక్షులు:మామిళ్ల మల్లేష్ యాదవ్. పసునూటి శంకర్ ప్రధాన కార్యదర్శి: జానీ సహాయ కార్యదర్శి మోటం,రాజేష్ కోశాధికారి: నాయకపు రఘుపతి ప్రచార కార్యదర్శి: నారగాని మోహన్ కార్యవర్గ సభ్యులు.రొంటాల సాంబయ్య రామగిరి సంపత్ దూడపాక శ్రీనివాస్ చిలువోజు రాజు కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్. ఎండి చోటే మియా దూడపాక శంకర్.. బోనాల రాజమౌళి.కట్కూరు శ్రీనివాస్. నారగాని దేవేందర్ మోటపోతుల శివ శంకర్ గౌడ్. వడ్లకొండ నారాయణ.అరుముల్లా ఎల్ల స్వామి ఇమ్మడి వెంకటేశ్వర్లు. రేగురి లక్ష్మారెడ్డి. బాల్య కుమార్. దూడపాక దుర్గయ్య.నేరెళ్ల రాజు. పోశాల మహేష్. ఎస్ కే సైదులు. మౌల తదితరులు పాల్గొన్నారు

# భూభారతి దరఖాస్తుల విచారణ ప్రక్రియను పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 23, ప్రజా జ్యోతి:** భూభారతి రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి సంబంధిత రైతులకు నోటీసులు అందించి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా నడికూడ మండల తహసిల్దార్ కార్యాలయంలో పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ, స్థానిక తహసిల్దార్ రవీందర్ రెడ్డి, సిబ్బందితో భూభారతి దరఖాస్తుల విచారణ ప్రక్రియపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పైలట్ మండలమైన నడికూడ మండలంలోని వివిధ గ్రామాలలో స్వీకరించిన భూభారతి దరఖాస్తుల విచారణ గురించిన వివరాలను అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండలంలోని రాయపర్తి గ్రామంలో భూభారతి దరఖాస్తుల పరిశీలనకు ఏర్పాటు చేసిన విచారణ బృందం చేపడుతున్న విచారణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ గ్రామానికి చెందిన రైతు రాజేశ్వరరావు తో కలెక్టర్ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఉద్యానవన సాగును విస్తృతంగా అభివృద్ధి చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ జిల్లా కలెక్టరేట్ మే : 23 (ప్రజా జ్యోతి) :** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం నిర్వహించిన ఉద్యానవన శాఖ జిల్లా స్థాయి కమిటీ మీటింగ్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా హార్టికల్చర్ అధికారిణి సంగీత లక్ష్మి , జే డి అగ్రికల్చర్ అధికారిణి అనురాధ, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డి ఆర్ డి ఓ పి డి కౌసల్య దేవి పాల్గొని జిల్లాలో సాగు చేసే పండ్ల తోటలు మరియు కూరగాయల సాగు విస్తీర్ణం పై సంబంధిత అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులతో కలిసి సమీక్షించడం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-2026 వార్షిక ప్రణాళిక వివిధ పథకాల ద్వారా రాష్ట్ర స్థాయి నుంచి కేటాయించబడిన వార్షిక ప్రణాళికను ఆమోదించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా ఆయిల్ ఫామ్ సాగు పండ్ల తోటలతో మల్చింగ్, బిందు సేద్యం, స్టేట్ వెదురు మిషన్ వంటి పథకాలకు ఉద్యానవన శాఖ అందిస్తుందని ఇట్టి రాయితీలను ఉత్సాహ వంతులైన రైతులకు అందించి హార్టికల్చర్ సేద్యం పెంచేందుకు కృషి చేయాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయాన్ని ఆధునీకరించి, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ఉద్యానవన సాగును విస్తృతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. జిల్లాలో ప్రస్తుత హార్టికల్చర్ పంటల విస్తీర్ణాన్ని 32 వేల ఎకరాల నుండి 50 వేల ఎకరాలకు పెంచేందుకు క్షేత్ర స్థాయిలో సమర్థ వంతంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర వేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ఉద్యానవన సాగు ప్రాధాన్యత అంశాలను వివరిస్తూ హార్టికల్చర్ పంటలు (పండ్లు, కూరగాయలు, పూలు, మందుల మొక్కలు) సాంప్రదాయ పంటల కంటే ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను ఎంపిక చేసుకోవాల్సిందిగా సూచించారు. తక్కువ నీటి వినియోగంతో అధిక ఉత్పత్తిని సాధించ వచ్చునని, మార్కెట్ డిమాండ్ ఉన్న విలువైన పంటల సాగుతో రైతులకు స్థిర ఆదాయం లభిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పంట వైవిధ్యీకరణ పంటలు రైతులు కేవలం ధాన్యం, పత్తి వంటి పంటలకే పరిమితమవకుండా పండ్లు (మామిడి, సీతాఫలం, బొప్పాయ, అరటి, డ్రాగన్ ఫ్రూట్), తదితర పంటలే కాకుండా కూరగాయలు సాగు చేయాలని సూచించారు. మైక్రో ఇరిగేషన్ పద్ధతుల వినియోగం పై వివరిస్తూనీటి వినియోగాన్ని తగ్గించేందుకు డ్రిప్ మరియు స్ప్రింక్లర్లు, పద్ధతులను ప్రోత్సహించాలని అన్నారు. పరిశ్రమ అనుసంధానం విషయానికి వస్తే ఉత్పత్తి అయిన పంటలకు ధర లభించేలా ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్‌లు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేలా మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. నాణ్యమైన మొక్కల నర్సరీలను ఏర్పాటు చేసి, రైతులకు సరైన సమయంలో మొక్కల పంపిణీ చేపట్టాలని సూచించారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పండించే వివిధ పంటల వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించడమైనది. ఈ కార్యక్రమంలో నాబార్డ్ ఏజీఎం రవి, కెవికె మామునూర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న , ఉద్యానవన శాఖ అధికారులు సిహెచ్ రాకేష్ జ్యోతి, తరుణ్, అరుణ, తిరుపతి లతో పాటు రైతులు దేవేందర్ కుమార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# హనుమాన్ గుడికి ఎల్ ఈ డి లైట్స్ బహూకరణ



**గణపురం ప్రజా జ్యోతి మే23:** గణపురం మండల కేంద్రంలో గణపసముద్రం కట్టమీద దక్షిణముఖ ఆంజనేయస్వామి ఆలయానికి హనుమాన్ జయంతి సందర్భంగా గణపురం మండల కేంద్రంలోని భక్తాంజనేయ ఆలయానికి బిఆర్ఎస్ జిల్లా యూత్ నాయకుడు గాజర్ల చింటూ గౌడ్ ఎల్ఈడి లైట్ ని పురోహితులు వేణు అయ్యగారి చేతుల మీదుగా ఆలయానికి అందజేశారు.

# బాల సదనం నుండి అమెరికకు దత్తత

**మాతృత్వం ఒక వరం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 23, ప్రజా జ్యోతి:** చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆధ్వర్యంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ శిశు గృహ, బాల సదనంలో ఆశ్రయం పొందుచున్న బాలిక (10) వివరాలను కేంద్ర దత్తత వనరుల విభాగంకు ఆన్లైన్ చేయగా అమెరిక దేశానికి చెందిన దంపతులు అంతర్ రాష్ట్ర దత్తత కోసం దరఖాస్తు చేసుకోగా దరఖాస్తును పరిశీలించిన కేంద్ర దత్తత వనరుల విభాగం సీనియారిటీ ప్రకారం గతంలో శిశు గృహ, బాలసదనంలో రక్షణ సంరక్షణ పొంది నిబంధనల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ కంట్రీ ఆడాప్షన్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాతృత్వం ఒక వరమని అందుకు చట్ట బద్ధమైన దత్తత ప్రధాన మార్గమని, పిల్లలు లేని దంపతులు చట్ట బద్ధమైన దత్తతను తీసుకోవాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ ఇప్పటి వరకు 10 మంది పిల్లలను ఇంటర్ కంట్రీ అడాప్షన్ లో భాగంగా ఇటలీ, మాల్టా, లండన్, అమెరిక దేశాలకు దత్తత ఇచ్చామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు సందసాని రాజేంద్ర ప్రసాద్, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, బాల సదనం సూపరింటెండెంట్ ఎం కళ్యాణి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, దత్తత కేంద్రం సోషల్ వర్కర్ సంగి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట

**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: మే 23, ప్రజా జ్యోతి:** జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచే విధంగా బడిబాట కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచే విధంగా చేపట్టనున్న బడిబాట కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమ నిర్వహణకు ప్రణాళిక అవసరమని, తహసిల్దార్, ఎంపీడీవోలు, ఎంఈఓలు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమాల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి వివిధ అంశాల గురించి సంబంధిత శాఖల అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో విద్యాలత, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎంఈవోలు, తర అధికారులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



గణపురం ప్రజాజ్యోతి మే 23:
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల గోశాల గోమాతలకు హైదరాబాద్ లో నివాసం ఉంటున్న హెచ్ఎండిఏ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవల్ల గురువయ్య వనజ దంపతులు గురువయ్య తల్లిదండ్రులైన దేవల్ల సారమ్మ ఎల్లప్ప దంపతుల జ్ఞాపకార్థం శుక్రవారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా గురువయ్య కుటుంబ సభ్యుల పేరున ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సింహ గర్జనను విజయవంతం చెయ్యాలి

**ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్**

**గణపురం ప్రజాజ్యోతి 23:**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామప్ప కేంద్రంగా 25 మే 2025 ఆదివారం నాడు జరిగే ముదిరాజ్ చైతన్య ర్యాలీ ముదిరాజ్ ల సింహ గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం



చెయ్యాలని భూపాలపల్లి జిల్లా ముదిరాజ్ కుల సంఘాల నాయకులకు రాజకీయ పార్టీలకతీతంగా ముదిరాజ్ ల అభ్యున్నతే ధ్యేయంగా "మేమేంతో మాకంతా"అనే నినాదాన్ని సభ వేదిక ద్వారా వినిపించాలి అని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ పిలుపు నిచ్చారు.. "కలుస్తేనే గెలుస్తాం" "గెలిస్తేనే నిలుస్తాం "కామారెడ్డి బిసి డిక్లరేషన్ బహిరంగ సభలో నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్ లను బిసి డి నుండి బిసి ఏ లోకి మారుస్తానని చెప్పి 18 నెలలు ప్రభుత్వం వచ్చి ఇంతవరకు ఆ మాట నెరవేర్చక పోవడం పట్ల మన బలాన్ని మన గళాన్ని ముక్తకంఠంతో అసెంబ్లీకి వినబడేలా మన వాదాన్ని వినిపిద్దాం..ప్రతి గ్రామంనుండి స్వచ్ఛందంగా కదలి గట్టమ్మ నుండి బైక్ లతో ఒక ర్యాలీగా రామప్ప వరకు ఐకమత్యంతో ఒక్కటిగా సాగుదాం మన సత్తా చాటుదాం అని వారన్నారు.

## ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు అవగాహన కార్యక్రమం

**- పలు అంశాలపై శిక్షణ అందించిన మానసిక నిపుణులు డా. బరుపాటి గోపి**

**హనుమకొండ, మే23 (ప్రజాజ్యోతి):**హనుమకొండ జిల్లా విద్యా శాఖ అధికారి వాసంతి పర్యవేక్షణలో నగరంలోని హసన్ పర్తి లో ఓ ప్రైవేట్ పాఠశాలలో గవర్నమెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కో ఆర్డినేటర్లుగా జి.సునీత, డిఆర్పీలు





వి.లక్ష్మీనారాయణ, డా. రామ్, కేబీ కిరణ్, కే కృష్ణమూర్తి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మానసిక నిపుణులు డాక్టర్ బరుపాటి గోపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 60 గవర్నమెంట్ స్కూల్స్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు స్ట్రెస్ మేనేజ్మెంట్, లైఫ్ మేనేజ్మెంట్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ పై ట్రైనింగ్ అందజేశారు. వారి స్కూళ్లలోవిద్యార్థులలో క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని, విద్యార్థులు క్రీడా ప్రతిభను ప్రదర్శించే విధంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ ప్రోత్సహించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# కోటి రూపాయల ఎండు గంజాయి పట్టివేత

**- సినీ ఫక్కీలో తరలింపుకు యత్నం**

**- 210 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్న నార్కోటిక్ పోలీసులు**

**- పోలీసుల అదుపులో నలుగురు, పరారీలో మరో ముగ్గురు**






**వరంగల్ సిటీ, మే23(ప్రజాజ్యోతి):**
ఆంధ్రప్రదేశ్ లోని అడవి అన్నవరం నుంచి అక్రమంగా 210 కిలోల ఎండు గంజాయిని హైదరాబాద్ తరలిస్తుండగా నగరంలోని ఉర్సు గుట్ట ప్రాంతంలో ఉదయం 8 గంటల ప్రాంతంలో నింధితులను అదుపులోకి తీసుకున్నట్లు వరంగల్ నార్కోటిక్స్ పోలీసులు వెల్లడించారు. దీని విలువ సుమారు రూ. 1.05 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. వరంగల్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో డీఎస్పీ కె.సైదులు వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ లోని అడవి అన్నవరం గ్రామానికి చెందిన విరోధుల శ్రీను ఎండు గంజాయిని ట్రాక్టర్ లో తీసుకొని ఖమ్మం చేరుకున్నాడు. అక్కడ గుగులోతు భాస్కర్ అలియాస్ స్వామి, కేతావత్ రాము నాయక్, కొర్ర వినోద్ కుమార్ లతో జతకలిశాడు. నలుగురు కలిసి మరిపెడ, తొర్రూరు మీదుగా హైదరాబాద్ లో అమ్మడానికి వెళ్తుండగా అత్యంత నమ్మదగిన సమాచారం మేరకు ఇన్ స్పెక్టర్ రవీందర్ ఆదేశాల మేరకు ఎస్సై రాజు తన సిబ్బందితో శుక్రవారం ఉదయం ఉర్సు గుట్ట జంక్షన్ సమీపంలో ఉన్న ట్రాక్టర్ పై దాడులు నిర్వహించి అందులో ఉన్న 105 ఎండు గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్ తోపాటు దీనికి పైలట్ గా ఉన్న మారుతీ షిఫ్ట్ కారుతో పాటు ఐదు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు బాధ్యులైన వారిపై కేసు నమోదు చేశారు. అయితే గుగులోతు భాస్కర్, కేతావత్ రాము నాయక్, కొర్ర వినోద్ కుమార్ లపై గతంలో కూడా గంజాయికి సంబంధించిన కేసులు నమోదుకావడంతోపాటు జైలుకి కూడా వెళ్లారన్నారు. వీరితో పాటు ఉన్న మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు డీఎస్పీ కె. సైదులు తెలిపారు. గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన ఇన్ స్పెక్టర్ రవీందర్, ఎస్సైలు శ్రీకాంత్, రాజు, మొగిలి, హెడ్ కానిస్టేబుల్స్ రంగయ్య, నిరంజన్, సోమలింగం, శ్రీనివాస్, కానిస్టేబుల్స్ ఎ.రాజు, కె.శ్రీనివాస్, బి.శ్రీనివాస్, ఎం.రాజేష్, పి.విజయ్, రహీం, కుమారస్వామి, సంపత్, సతీష్, సునీల్ లను డీఎస్పీ అభినందించారు.

# అకాల వర్షాలతో ఆగం అయితున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**-మోతే కరుణాకర్ రెడ్డి**



గణపురం ప్రజాజ్యోతి మే 23:
బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలోని సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన బిఆరెస్ నాయకులు ఈ సందర్భంగా భూపాలపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ అకాల వర్షాలకు అన్నదాత ఆగమైతుంటే, ఆరుగాలం శ్రమించి పండించిన పంట నీళ్ల పాలైతే, పట్టించుకోవాల్సిన ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు.గణపురం మండలం గాంధీనగర్ గ్రామ రైతుల పరిస్థితి మాత్రమే కాదు దాదాపు రాష్ట్రమంతా ఇదే దుస్థితి ములుగే నక్కపై తాటి పండు పడ్డట్టు రైతు పరిస్థితి ఉంది ఈ ప్రభుత్వం రైతుల ఉసురు పోసుకుంటుంది.సొంత మండలం అని గొప్పలు చెప్పుకునే స్థానిక శాసనసభ్యులు కొనుగోల కేంద్రాల్లో కాంటాలు అయి నాలుగు ఐదు రోజుల నుండి ధాన్య బస్తాలు కల్లాల్లో ఉన్న వాటిని మిల్లులకు తరలించచడానికి కావాల్సిన ట్రాన్స్పోర్ట్ లారీలను కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు గత నాలుగు ఐదు రోజుల నుండి వర్షాలు పడుతు కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసి రైతులు బాధ పడుతుంటే స్థానిక శాసనసభ్యులు కనీసం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల యొక్క వడ్లను కటింగ్ లేకుంటే కొంటామని ధైర్యాన్ని ఇవ్వడంలో పూర్తిగా విఫలమయ్యారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఎప్పుడూ వడ్ల కొనుగోలులో ఇంత ఆలస్యం కాలేదు తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని, రైతుల బతుకులు కాపాడాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , సివిల్ సప్లయిస్ కమిషనర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ గారిని కోరుతున్నాం బిఆరెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతులకు తోడుగా ఉంటామని తెలియజేశారు రెండు మూడు రోజుల్లో వడ్లను పూర్తిగా మిల్లులకు తరలించకపోతే బిఆర్ఎస్ పార్టీ తరపున భారీ ధర్నా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భైరగాని కుమారస్వామి గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు మామడి రమేష్, ఉపాధ్యక్షుడు రాము , నాయకులు బొట్ల స్వామి, రవి, వాజిత్, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళను చంపుతానని బెదిరించి డబ్బులు ఎత్తుకెళ్లిన వ్యక్తి పై కేసు నమోదు

**నిందితుడి కోసం ప్రత్యేక బృందం గాలింపు**

**కరీంనగర్ క్రైం,మే 23 ,ప్రజాజ్యోతి:**
ఓ మహిళను చంపుతానని బెదిరించి డబ్బులు తీసుకున్న వ్యక్తి పై శుక్రవారం కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు,కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి,కొత్తపల్లి ఎస్సై ఎస్. సాంబమూర్తి తెలిపిన వివరాల ప్రకారం చింతకుంట గ్రామానికి చెందిన మాంకాళి మీనా అనే మహిళ కమాన్‌పూర్ గ్రామం నుండి కొండాపూర్‌లో జరుగుతున్న ఫంక్షన్‌కు వెళుండగా బద్దిపల్లి శివారులో దోపిడీకి గురయ్యారు. ఉదయం 11 గంటల సమయంలో గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి ఆమెను బెదిరించి,ఆమె వద్ద ఉన్న రూ. 4 వేల నగదు గల సంచిని లాక్కొని పారిపోయాడు.బాధితురాలు మీనా వెంటనే కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్నారు,వారిని చూసిన దొంగ అక్కడి నుండి పారిపోయాడు.ఫిర్యాదురాలు ఇచ్చిన దరఖాస్తు మేరకు కొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎక్స్‌టార్షన్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు,గుర్తు తెలియని ఆ వ్యక్తిని పట్టుకోవడానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిందితుడిని త్వరలోనే పట్టుకొని కోర్టులో హాజరుపరుస్తామని వారు పేర్కొన్నారు.

## రాములు కుటుంబన్నీ ప్రభుత్వం ఆదుకోవాలి
## లైవ్ నరేష్ నాయక్



**కొనరావుపేట: మే.23(ప్రజా జ్యోతి):**
మరిమండ్ల గ్రామనికి చెందిన మెరుగు రాములు అటవీ శాఖ లో వాచారు గా గత 30 సంవత్సరాలనుండి పని చేస్తుండే వారు సోమవారం అనారోగ్యరీత్యా మరణించారు. కుటుంబ సభ్యులు పెద్ద దిక్కును కోల్పోయారు రాములు కి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు. చిన్న కూతురు వికలాంగురాలు పేదరికం లో ఉన్న ఇట్టి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని లైవ్ నరేష్ కుమార్ అన్నారు వారి కుటుంబ స్టితి గతి చూసి మిత్రుల సహాయంతో 50 కేజీ ల బియ్యం వంట సామాగ్రి లైవ్ నరేష్ నాయక్ అందజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో కుమ్మరి దిలీప్ కుమార్, రమేష్ నాయక్, రాజు నాయక్ , గోపాల్ నాయక్,కరుణాకార్. నారాయణ. సత్తయ్య. భూమరాజు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులకు 8 వే లు విరాళం రూపాయలు అంద జేత

**సురక్ష ఆసుపత్రి డాక్టర్ దంపతులు డాక్టర్ తిరుపతి డాక్టర్ స్వర్ణలత**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి మే 23:**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామంలో ఈనెల 25 26 27 మూడు రోజులపాటు గౌడ కులస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ ఎల్లమ్మ కంట మహేశ్వరుని బోనాల సందర్భంగా సురక్ష ఆసుపత్రి డాక్టర్ దంపతులు డాక్టర్ తిరుపతి డాక్టర్ స్వర్ణలతాలు 8 వేల రూపాయలను శుక్రవారం రోజున గౌడ కులస్తులకు విరాళంగా అందజేశారు డాక్టర్ దంపతులను గౌడ కులస్తులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల పోరం మండల అధ్యక్షుడు పో చాల సదానందం తిప్పని కుమార్ గౌడ్ ఉయ్యాల స్వామి గౌడ్ కుమారి ప్రవీణ్ గౌడ్ ఉల్లి రమేష్ గౌడ్ ఆసుపత్రి సిబ్బంది గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కి అనూహ్యంగా పెరుగుతున్న మహిళల మద్దతు

**- మహిళల ఆర్థిక అభివృద్దే బిజెపి లక్ష్యం**

**- బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



**వరంగల్ సిటీ, మే23 (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని బిజెపి సీనియర్ నాయకులు అల్లి అజయ్ ఆధ్వర్యంలో బిజెపిలో పెద్ద ఎత్తున మహిళలు చేరారు. భాజపా జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మహిళలకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మహిళలకు పట్టం కట్టిందని, వారి అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని వాటిని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. బీజేపీ నినాదం 'సబ్ కే సాత్..సబ్ కా వికాస్' అని, పార్టీలో కుల మతాలకు తావు లేదని స్పష్టం చేశారు. బిజెపి సిద్ధాంతాలు నచ్చి 19వ డివిజన్ సొసైటీ కాలనీలోని మహిళలు పార్టీ లో చేరారని, గత పది సంవత్సరాల నుండి వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సమస్యలు పాలకులు గాలికి వదిలేశారని అన్నారు. నాటి ఎమ్మెల్యేలు, నేటి మంత్రి ఉన్నా ఏరోజు ప్రజాసమస్యలను, అభివృద్ధిని పట్టించుకోక పోవడం లేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న పథకాలు, రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఫల్యాలు, ఎమ్మెల్యే పనితీరు నచ్చక, వరంగల్ జిల్లా బిజెపి మీద నమ్మకం పై ఈరోజు బిజెపిలో పార్టీలో చేరారని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకుల రఘునారెడ్డి, కాశీబుగ్గ మండల ప్రధాన కార్యదర్శి రాఘవాచారి, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుర్రపు సత్యనారాయణ, బూత్ అధ్యక్షులు ఆడెపు రవిరామ్ తేజ, బ్రహ్మచారి మరియు బిజెపి మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తా యాత్ర విజయవంతం

**కరీంనగర్లో హిందువుల బలం స్పష్టంగా కనిపించింది..**

**ఏక్తాయాత్రను విజయవంతం చేసిన హిందూ బంధువులందరికీ ధన్యవాదాలు ..**

**మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

**కరీంనగర్ బ్యూరో, మే 23, (ప్రజాజ్యోతి):**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి రోజున కరీంనగర్లో జరిగిన హిందూ ఏక్తా యాత్ర గ్రాండ్ సక్సెస్ అయిందని, వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అశేష సంఖ్యలో హిందూ బంధువులు అందరూ తరలివచ్చారని, కరీంనగర్ లో హిందువుల బలమేంటనేది స్పష్టంగా కనిపించిందని మాజీ మేయర్ సునీల్ రావు అన్నారు. శుక్రవారం కరీంనగర్లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూ ఏక్తా యాత్ర కు వర్షాన్ని లెక్క చేయకుండా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారన్నారు.భారతదేశ సైనికులు ఎలాగైతే దేశాన్ని కాపాడుతారో అదే విధంగా పెద్ద ఎత్తున హిందువులు వచ్చి ఏక్తా యాత్ర ను విజయవంతం చేశారని తెలిపారు .హిందూ ఏక్తా యాత్ర భవిష్యత్తులో హిందువుల బలాన్ని మరింత ముందుకు తీస్కెల్లేలా కొండంత అండను చేకూర్చిందన్నారు.స్వచ్ఛందంగా ఏక్తా ర్యాలీకి తరలి వచ్చిన యువతి యువకులు, మహిళలు, పెద్దలకు, హిందూ బందువులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.కరీంనగర్ అంటేనే కాషాయం అనే విధంగా నగర వీధులన్నీ కాషాయ జెండాలతో రెపరెపలాడుతూ అందరికి ఆనందం కలిగించాయన్నారు.. చిన్నారులు సైతం ఏక్తా యాత్ర ర్యాలీలో ఎంతో ఉత్సహాంగా పాల్గొని... నడిరేయి జాము వరకు సంతోషంగా ర్యాలీలో పాల్గొన్నారనీ తెలిపారు.గత కొద్ది రోజులుగా మంత్రి బండి సంజయ్ గారి ఆదేశాల మేరకు హిందూ ఏక్తా యాత్ర ను విజయవంతం చేయడానికి ప్రయత్నం చేసిన ప్రతి ఒక్క సోదరుడికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.నిన్నటి ర్యాలీని చూసిన తర్వత కొంత మంది నిద్రలేని రాత్రిని గడిపారనీ, కరీంనగర్ లో కాషాయ దళాన్ని చూసిన తర్వాత కొంత మంది జీర్ణించుకోలేక, అసూయతో కుమిలిపోతున్నారని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పీచ్ హిందు సమాజంలో కొత్త ఉత్సాహాన్ని నింపిందన్నారు.హిందువులు కలిసి ఐక్యంగా ఉండి... దేశం కోసం, ధర్మం కోసం ఏం చేయాలనే విషయాలను బండి సంజయ్ చాలా గొప్పగా వివరించారని, ముఖ్యంగాసనాత ధర్మం, దేశ గొప్పదనం, హిందుత్వ గొప్పదనం లాంటి ఎన్నో విషయాలను కరీంనగర్ ప్రజలకు తెలియజేశారన్నారు. భారత్ పాక్ యుద్దాన్ని ఖర్గె, రాహుల్, రేవంత్ లాంటి కాంగ్రెస్ పార్టీ



నాయకులు చిన్న మనస్తత్వం తో ఆలోచించడం చాలా దుర్మార్గమన్నారు. ఇప్పటి కైన కాంగ్రెస్ పార్టీ నాయకులు మన దేశాన్ని చిన్నగా చూస్తూ... ప్రత్యర్థ దేశాలను గొప్పగా చూసే మనస్తత్వం ను మార్చుకోవాలన్నారు. శత్రు దేశం స్థవరాలను కుప్ప కూల్చి... యుద్ధంలో విజయకేతనం ఎగరవేసిన చరిత్ర మన భారత సైన్యం దనీ , ఇంత గొప్ప సైని శక్తిని కాంగ్రెస్ పార్టీ నాయకులు తక్కువ అంచనా వేయడం అనేది చాలా దుర్మార్గ చర్య అని మండిపడ్డారు.ఇలాంటి దిగజారుడు తనాన్ని కాంగ్రెస్ పార్టీ మానుకోవాలన్నారు. కల్వకుంట్ల కవిత వాళ్ల తండ్రికి లెటర్ రాస్తే... కరీంనగర్ లో ఒక మంత్రి బీజేపి బీఆర్ఎస్ పై వ్యాక్యలు చేస్తున్న మంత్రికి ఏమైనా అవగాహన ఉందా అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీ లో అంతర్గతంగా జరుగుతున్న విషయానికి బీజేపీ కి ఏమైనా సంబంధం ఉందా..బీఆర్ఎస్ నాయకులు ఆ లేక పట్ల స్పష్టంగా తెలియజేయాల్సిన బాధ్యత వారికే ఉందన్నారు. గతంలో పొత్తులు పెట్టుకున్న చరిత్ర బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ లదే న్నారు. భవిష్యత్తులో మళ్లీ బీఆర్ఎస్ కాంగ్రెస్ పొత్తు పెట్టుకొని... పోటి చేసే పరిస్థితి ఉంది తప్పా... బీజేపీతో ఎట్టి పరిస్థితుల్లో లేదన్నారు. మంత్రి తెలిసి తెలియక మాట్లాడుతున్నారా గత విషయాలను మరిచి మాట్లాడుతున్నారా ఆయనే సమాదానం చెప్పాలన్నారు.. లోపాయికార ఓప్పదం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ కి బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో మద్దతు పలికిన చరిత్ర వాళ్లకే ఉందన్నారు.రాబోయే రోజుల్లో బీజేపి పార్టీ ఆధిపత్యాన్ని ఎవ్వరూ కూడ అడ్డుకునే పరిస్థితి లేదని , బీఆర్ఎస్ పార్టీ కి పత్యామ్నాయంగా ప్రజలు బీజేపి పార్టీ వైపు చూస్తున్నారనే కవిత చెప్పిన మాట సజీవ సాక్ష్యమ న్నారు.మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ మాజీ కార్పోరేట్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.